# ఆర్థికహక్కు లేని ఆడబ్రతుకు

శ్రీమతి టి. వి. రత్నావళిగారు

"ఏమండీ! ఇదిగో టిఫిన్ తీసుకోండి." అంది సుబ్బులు భర్తతో.

"నాకక్కరలేదు, నువ్వు నీపిల్లలు తిన్నారుగదా! మీకు నాకు గూడా యెలావస్తుంది" అన్నాడు సుబ్బులు భర్త వెంకటరాజు.

"ప్రొద్దున్న పదిగంటలకు భోంచేసి వెళ్లారు. ఇప్పుడు ఐదైంది. రోజూ ప్రొద్దున్నీ సాయంత్రం గూడా ఆఫీసు అంతదూరం నడిచివెళ్లి నడిచి వస్తారు." అంది. "నీకేమైనా జాలా? నేను మా అమ్మా యెలాగ పోతే నీకేం? కష్టపడి సంపాదించడం నావంతు, అది తగలెయ్యడం నీవంతు" అని అట్టేగొడవ పెరగనీయకుండా పైన ఖండువా వేసుకొని వీధిలోకి వెళ్లిపోయాడు.

వెంకట్రాజుకి మూడేళ్లప్పుడే తండ్రి చచ్చిపోయాడు. అప్పటినుంచి తల్లే అతన్ని పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు నేర్పించింది జీజాబాయిలాగే కష్టపడి. భర్తపోగానే వంటినున్న బంగారమంతా అమ్మి వడ్డీకేసుకుని, అతిపొదుపుగా కాలక్షేపం చేసింది. అన్నదమ్ములున్నా శుద్ధపల్లెటూరివాళ్లు వ్యవసాయమే వాళ్ల ముఖ్యవృత్తి. చెల్లెలను అప్పుడప్పుడు వచ్చి చూసి పోతూండేవారు. గానీ యేవిధమైన సహాయం చేసేవారు గారు. సెలవులకిమాత్రం తల్లీకొడుకు అన్నదమ్ములిండ్లలో కాలక్షేపం చేసేవారు. ఆమె పెద్దన్నగారికి నలుగురు కూతుళ్లు, నలుగురు కొడుకులూను. గానీ ఒక్కళ్లకి పొట్టవిప్పితే అక్షరంముక్క లేదు. రావమ్మ ఆడదైనప్పటికి చాలా తెలివైంది, సూక్ష్మబుద్ధిగలదీను. మంచినీళ్లు త్రాగినా పంచభక్ష్యాన్నములు తిన్నట్లే నటించేదిగాని యెన్నడు, యెవరితోను యేవిధమైన కష్టసుఖాలు చెప్పుకునేది గాదు. కొడుకుని విద్యావంతునిగా చేయడమే ఆమె మొదటి లక్ష్యం.

వెంకటరాజుగూడా శివాజీలాగే మాతృభక్తుడు. తెలివిగలవాడు, బుద్ధిమంతుడు, తల్లికి ఆశాభంగము కలుగచేయకుండ ప్రతి సంవత్సరము పరీక్షలలో జయము పొందేవాడు. తల్లిమాటకు జవదాటేవాడు గాడు. ఏపనిచెప్పినా అడుగులకు మడుగులొత్తుతూ శిరసావహించేవాడు. ఇతనికి ఆస్తిపాస్తులు లేకపోయినను విద్యాబుద్ధులను చూచి పెద్దమేనమామ పదహారవ యేటే తనపిల్లనిచ్చి పెళ్లి తనేచేశాడు.

బి. ఏ. పాస్ కాగానే అతని అదృష్టంకొద్దీ వుద్యోగం దొరికిందతనికి. ఆ రోజులలో గవర్నమెంటు వుద్యోగస్థులకి రూ 116 లు జీతమే. వుద్యోగం అయేటప్పటికే అతనికొక కొడుకు. మద్రాసులోపని. తనూ తల్లి, భార్య కొడుకు.

అతను అతి జాగ్రత్తగా కాలక్షేపంచేసి అందులోనే పదో పన్నెండో మిగిల్చి బ్యాంకిలో వేసేవాడు. అతని భార్య సుబ్బులు సాధారణంగా మూడోనెల కడుపుతో పుట్టింటికివెళ్లి, పిల్లను యే యేడో నెలనో తిరిగివచ్చేది. పట్టుమని ఆరునెలలైనా యెప్పుడు యిక్కడ వుండేదిగాదు. పురుళ్లవంకో పెళ్లిళ్లవంకో పెట్టుకొని వెళ్లిపోతూండేది పుట్టింటికి.

ఇప్పటికి యేడెనిమిది పురుళ్లైనాయి. సగందక్కకున్నా, సగంమందివున్నారు. పెద్దవాడు 15 యేళ్ల వాడు; రెండోపిల్ల పదమూడేళ్లదీను, మూడోపిల్ల పదేళ్లు, నాలుగోపిల్ల మూడేళ్లు.

సుబ్బులు పల్లెటూళ్లోపుట్టినా, పట్నవాసంలోనే కాపరంచెయ్యవలసి వచ్చింది. ఇప్పటికి భర్తకి గూడా రూ 200 లు జీతమైంది. పిల్లవాడు వోడుగికి, పిల్లపెళ్లికి యెదిగారు. గానీ పిల్లకెక్కడా ముక్కులో ముల్లు, చెవులోపుల్లా లేవు. దీపస్తంభంలాగుంది. ఏదోజీతంలేని స్కూల్లోనే ఐదోతరగతి చదువుతూంది. నానాకాలంచదువేను. సుబ్బులు తనమెళ్లో పెళ్లికి పెట్టిన పాతిక కాసులకంటె, మూడుకాసుల మురుగులు చెరిపించమని రాత్రింబగళ్లు గోలచేసేది. గాని ఆమె అరుపులన్నీ అరణ్యరోదనలు అయిపోయేవి.

"ఎందుకురా అబ్బాయి! నగలు చెరిపించడం, ఊక్కులాగున్నాయి, కూలిదండగ...అంటే"

"జౌనమ్మా! భళాభళీ" అనేవాడు కొడుకు. ఎక్కడికైనా పేరంటం వెడితే "ఏమండీ! యింకా ఆకంటే మురుగులు పట్టుకుని వేళ్లాడుతున్నారుటండీ?" అనేవారు పేరంటాళ్లు.

"మొగుడుజీతం యెక్కువైనా ఒక్కలాగే వున్నావమ్మా యింకాను" అనేది మరోకావిడ.

"మీరింకా రూ 12 వాటా వదలలేక పోతున్నారాయేమిటమ్మా" అనేది యింకోకావిడ.

"పిల్ల పెళ్లికెదిగింది; ముక్కులో ముల్లు, చెవులబెండులేదు. మీ ఆయనకి తెలియక పోతే ఆడదిగదా మీ అత్తగారికన్నా తెలియవద్దుటమ్మా" అని అందరు బుగ్గలు నొక్కుకునేవారు.

ఈ మాటలతో తలబరువెక్కి యింట్లో అత్తగారిమీద నిప్పులు గురిపించేది, సుబ్బులు. తల్లిమీద ఈగవాలనియ్యడు భర్త.

అత్తగారు, భర్తగూడా పిసినిగొట్టులో ఘటురకం. యేపూట కాపూట భోజనంతప్ప నోరు మెదిపే వారుగారు. పిల్లలెదిగారు, "అమ్మా ఆకలేస్తూందీ యేమన్నా పెట్టవే" అంటే యేంజేస్తుంది తల్లి? ఇంట్లో తల్లి కొడుకులిద్దరు కేషకీపర్లు. సుబ్బులు కాయింట్లో యేవిధమైన హక్కులూ లేవు. ఎప్పుడైనా డబ్బు అడిగితే పిల్లలున్నాసరే యెదురుగుండా యెవరున్నాసరే కసిరి కొట్టేవాడు. సుబ్బులు సామభేద దాన దండోపాయాలు చేసినా లాభంలేకపోయింది. ఆఖరికి మొండికత్తి పోయింది. ఇంటినిండా బియ్యముండేవి. ప్రతిరోజు బియ్యంతో యేదోక టిఫిన్ చెయ్యడం ప్రారంభించింది. ఇంట్లోవున్న నూనె బియ్యం అయి పోతున్నాయని అత్తగారు గోలచేస్తున్నా లక్ష్యపెట్టేదిగాదు. తన కాఫీకి డబ్బులు కావలసినప్పుడు భర్త జేబులో డబ్బులు దొంగిలించో లేకపోతే చాటుగా బియ్యం అమ్మో కాఫీగింజలు, పంచదారా కొనుక్కునేది. భర్త కళ్లబడితే బడితెపూజ చేసేవాడు. దెబ్బలకి శరీరమిచ్చేదిగానీ తనపట్టు మాత్రం విడిచేదిగాదు. నలుగురిళ్లల్లోను తనువెళ్లి కాఫీత్రాగి వాళ్లు తనింటికొచ్చినప్పుడు యివ్వకపోతే యెట్లా? అత్తగారు గ్రుడ్లు అప్పజెప్పి చూస్తూకూర్చునేది. కానీ కొడుకుతో చెబితే పుంసులోకైనా యేమీకలేకుండా తన్ని బయటికి తరిమేస్తాడని తెలుసు. నలుగురిలోను నగుబాట్లు చెందడం ఆమెకిష్టముండేదిగాదు. నలుగురి లాగే గొప్పగావుండాలని కోడలికుండేది. ఎవళ్లేమనుకున్నాసరే బాంకి నిండబెట్టడమే ఆ తల్లికొడుకుల పని.

"ఏమండి మనపిల్లకి పెళ్లీడొచ్చింది, సంగీతం చెప్పించండి" అంటే

"ఎందుకనవసరంగా డబ్బుఖర్చు." అనేవాడు.

"నెలకు రెండువందలు తెచ్చుకుంటూ కూడా, దండగేమిటండీ" అనేది.

"ఔను, నీకేం? రేపు దాని మొహాన్ని వెయ్యిన్నీ నూటపదహార్లు పోస్తేనేగాని పెళ్లికొడుకు రాడు. పైగా వెయ్యంటేనేగాని పెళ్లి ఒడుగుగావు. నీకేం చెబుతావు, కష్టబడి సంపాదించే వాళ్ళకి తెలుస్తుందావిలువ" అని మండి పడుతూ వెళ్లిపోయేవాడు అక్కణ్ణుంచి వెంకటరాజు. భార్యతో యెక్కువగా మాట్లాడితే యెక్కడ డబ్బు అడుగుతుందోననీ అతనికి అమితభయం. అతని ప్రాణానికొక దెయ్యంలాగుండేదామె.

సుబ్బులైనా పాపం దుబారా ఖర్చులేమీ చేసేది గాదు. ఎప్పుడూ సినీమాకేనా వెళ్ళేదిగాదు. తన రవికెలు, పిల్లలపావడాలు, జాకెట్లు అన్నీ తనే స్వయంగా కుట్టేది. భర్త దర్జీకిచ్చిన కూలి మిగల్చుకునేది. ఆ డబ్బుతోను, దొంగతనంగా బియ్యమమ్మి పిల్లలను బడికి పంపించి సంగీతం నేర్పించేది. పట్టుదారాలన్నీ కొని, గుమ్మాలకు, దుప్పట్లకు, బల్లలమీద గుడ్డలకు, పిల్లలచొక్కాలు పరికిణీలకు చక్కగా ఎంబ్రాయిడర్లను కుట్టేది. ఇవన్నీ చూస్తే వెంకటరాజుకి తలనొప్పివచ్చేది. ఈ కుట్లన్నీ కూడుపెడతాయా గుడ్డలిస్తాయా? ఆడబ్బంతా పోగుచేస్తే ఒక పెళ్లి చేయించవచ్చుననేవాడు. తన పక్కమీద పువ్వులు కుట్టిన దుప్పటివేస్తే తీసి పారేసేవాడు. భార్యచాటుగా యెన్ని బియ్యమమ్మినా, తన జేబులో డబ్బు లెన్ని మాయమైనా తెలిసేది గాదు. కానీ తనచేత్తోమాత్రం భార్యకి యెఱ్ఱని యేగాని యిచ్చిన పాపాన్ని పోలేదా బ్రాహ్మణుడు.

అత్తగారు రావమ్మ అందరికి సలహాలిస్తూ బయట వాళ్లందర్ని ఆదరించేది. చాలామంచి మనిషని ప్రసిద్ధికెక్కింది. కొడుకుగూడా చాలా మంచివాడు. యెక్కడా నోరులేదు. ఒకరిజోలి శొంఠి అక్కరలేదు. ధర్మరాజులాంటివాడు. సరియింక కోడలు చెప్పనే అక్కరలేదు. అందరికి తలలోనాలిక. సుబ్బులమ్మకి చెప్పనిదే యిరుగుపొరుగువా రేపనిని చేసేవారుగారు. మంచిస్నేహ పాత్రురాలు అనేవారు. గానీ యింట్లో మాత్రం పిల్లుల కొట్లాటే. ఒకొక్కపూట రాత్రిళ్లు భోజనాలేవుండేవిగావు. భిన్నాభిప్రాయాలు గల ఆ యింట్లో ఐకమత్యం యెలాగుదురుతుంది. సుబ్బులెంత అరిచినా యెవరికి లెక్క ఆయింట్లో. నోరుంటే తలగాస్తుందంటారు. గానీ, డబ్బున్న వాళ్లదే రాజ్యం యీకాలంలో. పిల్లకి పెళ్లిచెయ్యాలన్నా, పిల్లాడికి ఒడుగు చెయ్యాలన్నా, ఇల్లుకట్టాలన్నా యేస్వల్ప విషయమైనాసరే తల్లీ కొడుకులది యేకాభిప్రాయం. యేవిషయంలోనూ యేవిధమైన హక్కు లేదు సుబ్బులమ్మకు. వేరే ఒకచోట కూర్చుని రహస్యాలాడేవారు తల్లీ కొడుకు. తల్లియెంత చెబితే అంతే కొడుకుకి. గనక అత్తగారు భర్తతో చెప్పలేదని మండిపడేది అత్తగారి మీద కోడలు. ప్రపంచంలో స్త్రీ కేవలం బానిస క్రిందే వుపయోగపడుతుందన్నమాట. ఆ యింట్లో సుబ్బులమ్మ కేవలం పిల్లలను కనే ఒక యంత్రం. ఇన్నాళ్లబట్టి సంసారం చేస్తూన్నా, యింతమంది బిడ్డలను కన్నా, యింట్లో పనిమనిషి కన్నా అధ్వాన్నంగా వుంటే సంసారంలో సుఖమనేది యెవరికి? ఆమె ప్రేమకు, స్వతంత్రానికి, అర్థానికి గూడా నోచుకోలేదు. ఆర్థిక స్వాతంత్ర్యం లేని స్త్రీకి, సంసార స్వతంత్రంలేని స్త్రీకి ఆసంసారం ఒక నరకకూపమే. వెంకట్రాజుగారు స్వగ్రామంలోనే యిల్లుగట్టి పిల్లవాడికి ఒడుగు, పిల్లకి పెండ్లిగూడా చేసేశాడు. ఇంట్లో సంసారాన్ని కష్టపెట్టి, చెమటూడ్చి రక్తంబొట్లలా లెక్క

పెట్టి చెయ్యకున్నట్టు నటనాన్ని కట్టుమిచ్చాను అందికి. అందికి ఆ స్త్రీమారులు పోట్టుబొట్టి ఆశ్చర్యం చేసేది. కొన్నాళ్ళకు కోడలు గూడా వచ్చింది. కోడలు గృహప్రవేశం గూడా గారి అగ్నిప్రవేశం అయి పోయింది.

ఇంతల్లో కాలచక్రం మారిపోయింది. నానాటికి కలిసిన దైవ మొక్కటి కలుస్తుంది. ఆ తర్వాత్యం పోయి కొడుక్కి రాజ్యం వచ్చింది. కొడుకు తోనూ గూడా పోట్లాడానికి మొహ్మ పోయింది. కోడలి అమ్మ చేసే కొడుకుతో పోట్లాడడానికి గూడా వీలులేకపోయింది.

అప్పటికి నా క్రోధమున్నాగాని మిట్టిలేక పోయిందానికి కిన్నను. ఛీ! అత్తగారి అన్ని విధాలా అవస్త్రా ఈ ప్రపంచంలో నువ్వు మిగిలిపోయింది.

ఓ నడికి గాని కోప్పడానికి గాని, సొంతపనికి గాని ఓపిక్కి లేకి పడకున్నా చేతిలో పైసా లేదు. కొడుకుని అడగానికి మొఖం చెల్లదు. కోడల్ని చేరితే కోడలికి కొట్టమంటుంది. చిన్నతనంలో లేవిడున్న దగ్గరున్న నన్ను పెట్టిన గాని తన దగ్గర చేసులు కడగమంటుంది. తర్వాత ఆ తర్వాతి కాలంలో కాలిలో ఉడిపోతున్నా కాలి కింద కొంచెం కూ కూంలో ఉండమంటుంది. గాని ఆమె ఆమె ఆరోగ్యం కూపాన్లో కొట్టుకో లేదు. అక్కడ మొఖ్కు చేసి అత్తగారి ఆశీర్వాదం అందుకుంటు చాలు కన్ను మూసింది అయ్యోను.



భారతీ నాటికలో "స్వర్ణాంగన" (డాక్టర్) (సుశీలమ్మ)
నటులు వేస్తున్న దృశ్యము.
ఛాయాచిత్రము కిరణ్చిత్రం నుంచి తీసినది.
చిత్రంలో కుడిగా చాయాచిత్రము చూస్తున్నను.